కథ

# కోడలు

భీమవరపు పురుషోత్తం

అత్తగారొస్తున్న వార్త హారికకి చేరింది. సంతోషం వేసింది. భర్తతో చాలాసార్లు అంది ''మీ అమ్మగారిని నాన్నగారిని మన వద్దకు వచ్చి ఉండమనండి'' అని.

ఆవిడ గుండె జబ్బు మనిషి. మావ గారి పెన్షనంతా ఆవిడ మందులకే అయి పోతుంది. అవసరమయితే డబ్బులు పంపిస్తున్నారు, వెళ్ళి చూసొస్తున్నారు.

ట్రాన్స్‌ఫర్ మీద హారిక వాళ్ళు సిటీకి వచ్చి సంవత్సరం అయింది. హారికకి ఉద్యోగం దొరికింది.

అత్తగారికి ఆరోగ్యం మందగించటంతో వీళ్ళు ఆసరాగా ఉంటారని ఇక్కడికి వస్తున్నారు.

ఉదయం బస్సుకొచ్చారు వాళ్ళు.

హారికని ''ఏమ్మా! బావున్నావా తల్లీ?'' అంటూ ఆప్యాయంగా పలకరించారు మావగారు ముకుందరావు.

ఆమెకి సంతోషం వేసింది. మావగారికి తన మీద వున్న అభిమానం ప్రేమ ఆమెకి కొత్తకాదు.

మూడో అంతస్తులో వున్న ఫ్లాట్ ఖరీదుగా వుంది. ''అబ్బో అబ్బో'' అనుకొంది వర్ధనమ్మ మనసులో. ఆమె వదనం సౌమ్యంగా లేదు.

వాళ్ళకో గది కేటాయించారు. చల్లగాలి, ఆహ్లాద భరిత వాతావరణం.

''మీరు రెస్టు తీసుకోండత్తయ్యా..మొహమాట పడి పనులేమీ చెయ్యవద్దు'' అంది హారిక.

''ఊ...'' అని ఊరుకొంది వర్ధనమ్మ. మనసులో ఏదో వుంది.

మావగారు పుస్తకప్రియుడు. ఆధ్యాత్మిక పుస్తకాలు వార్తాపత్రికలు బాగా పఠిస్తాడు. హారిక ఆఫీసుకి వెళ్ళినప్పుడు ఆయనకు నచ్చిన పుస్తకాలు కొనేది. మిగతావి ఇంటివద్దే ఉండేవి.

★ ★ ★

''ఏరా! నీ పెళ్ళాం ఆ కట్నం ఇక ఇవ్వరాదని భీష్మించుకుందా?'' అంది కొడుకుని.

''ఇప్పుడవన్నీ ఎందుకమ్మా?''

''ఆ ఉద్యోగం ఏంట్రా ఆడదానికి?...ఇరుగమ్మా పొరుగమ్మా మీ కోడలు పెళ్లైనా కాలేజీకి వెళ్ళి చదువుకొంటూందటగా అంటూంటే అప్పట్లో తలకొట్టేసినట్టయింది. ఇప్పుడీ ఉద్యోగం..నీ కొడుకుని ఎత్తుకుని ఓ అచ్చటా ముచ్చటా తీర్చుకోవాలనుకుంటే, మొగరాయుళ్ళా పిల్లా జెల్లా లేకుండా ఏం తిరుగుతుందిరా!''

''ష్ హారిక వింటే బాధపడుతుందమ్మా! పిల్లల కోసమే కదమ్మా దాని సంపాదన, తాపత్రయం''

''చెట్టంత మగాడివి నువ్వు సంపాదించటం లేదుట్రా? మగాడి ముందు ఆడదాని సంపాదనేపాటిది..పిదపకాలం పిదపబుద్ధులూనూ..ఆడదంటే కాస్త అణకువ, గడపదాటని తనం ఉండాలి..!''

''ఎందుకమ్మా! హారిక మీద లేనిపోనివి ఊహించుకుంటావు. ఉద్యోగం ఆమెకు హాబీ కాదు. అవసరం. ఖర్చులు ఎలా వున్నాయో చూస్తున్నావుగా..నా ఉద్దేశం మీరున్నారని కాదు''

''భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తే పిల్లల చదువులూ పోషణా నల్లేరుమీద బండి నడకలా వుంటుంది. నా ఒక్కడి సంపాదనతోనూ గుట్టుగా నడుపుకోవచ్చు ఆమె ఎలాగూ బాగా చదువుకొంది. ఆ కాస్త కంప్యూటర్ కోర్సు చేసేస్తే ఉద్యోగం వస్తుంది. ఎందుకు పోగొట్టుకోవాలని పెళ్లైన ఏడాదీ చదువుకొంది అంతే!'' అన్నాడు తల్లిని సముదాయిస్తున్నట్లు, భార్య తరపున సంజాయిషీ ఇస్తున్నట్లూ.

''అంత బాధ్యత ఉన్నదీ, తండ్రిని వత్తిడి చేసి ఆ యాభై వేల కట్నం బాకీ తేలేకపోయిందా..! ఆయనిస్తానన్నా ఈవిడే నిలువరించినట్లు నాకు సెగసోకింది లే!'' అంది కోడలు మీద అక్కసంతా కక్కేస్తూ.

''వచ్చి నెలరోజులయింది. మళ్ళీ సాధింపులు మొదలెట్టావ్. నీ ఆరోగ్యం బాగా లేదు. అన్నీ మర్చిపోయి హాయిగా ఉండొచ్చు కదమ్మా!'' అని వెళ్ళిపోయాడు సుధాకర్.

''హాయి! నాకు ఒకటే హాయి..ఇలాంటి కోడలుంటే ఏ అత్తకూ హాయి ఉండదు''

ఆమె గొణుక్కుంటున్నా బాల్కనీలోంచి గాలివాటుకి మాటలు వచ్చి వంట గదిలో హారిక చెవుల్లో దూరుతూనే ఉన్నాయి. మనసంతా చేదు తిన్నట్టయింది.

బేసికల్‌గా అత్తగారికి తనమీద వైమనస్యత ఉంది. ఇతరత్రా కారణాలు కూడా వెతికి పట్టుకొని సాధించటానికి సంకల్పించుకొంటున్నదని గ్రహించింది.

మొదట్నుంచి తను స్వతంత్ర భావాలు గలది. తండ్రి పెంపకం అలాంటిది. కట్నం పెళ్ళి తన కిష్టం లేదు. తండ్రి మంచి సంబంధమని కూతురికి తెలీకుండా లక్ష కట్నానికి వొప్పుకుని యాభై వేలివ్వగలిగాడు. తర్వాత అది తెలిసి, తండ్రి ఆర్థికస్థితి కూడా బాగోకపోవటంతో మిగతా డబ్బుకి ఆమె అడ్డుపడింది.

భర్త సహకారం ఉంది, మావగారు మంచి వ్యక్తి. కానీ - అత్త, ఆడపడుచు ఆమెని వేరుగా చూడ్డం మొదలెట్టారు. ప్రతిదానికి వేలెత్తి చూపేవారు. అతికష్టం మీద చదువు ముగించింది.

సుధాకర్‌కి ఈ వూరు ట్రాన్స్‌ఫరయ్యింది. ఆ చదువువల్లే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. ఇద్దరికీ సమంగా జీతం వస్తుంది. నువ్వెక్కువ నేను తక్కువ అన్నట్టు కాక అవగాహనతో సాగిపోతున్నారు.

అప్పుడప్పుడు అత్తగారు తన గురించి ఎంక్వైరీ చేయడం భర్తని తనకి విరుద్ధంగా మలచాలని చూడ్డం ఆమెకు తెలియంది కాదు. ఆరోగ్యం బాగోని మనిషిని తనేమన్నా మంచిది కాదని ఊరుకుంది.

ముకుందరావు మాత్రం అవసరమైతే కోడలిపై ప్రశంసల జల్లు కురిపించడానికి ఏమాత్రం భయపడ్డు. హారిక్కి ఆయన్ని చూస్తే తన తండ్రిని చూసినట్టే ఉంటుంది.

★ ★ ★

''అత్తయ్యా! మీకు పాలుపోసి వండిన సొరకాయ కూర, పెసరపప్పు సాంబారూ చేసి వంటగదిలో అలమారలో పెట్టాను. గుమ్మడి వడియాలు, పిండివడియాలు వేయించి గాలి తగలకుండా ప్లాస్టిక్ సీసాలో వేసి మూత బిగించాను. మర్చిపోకుండా వేసుకోండి. చీటీ ఇవ్వండి. అయిపోయిన మందులు వచ్చేటప్పుడు తీసుకొస్తాను'' అంది హారిక.

వర్ధనమ్మ నిశ్శబ్దంగా మందుల చీటీ తెచ్చి ఇచ్చి కూర్చుంది. అంతా ఏం జరగనట్టే ఉన్నారు. హారిక వెళ్ళిపోయింది.

కథా నిలయం
శ్రీకాకుళం


సాయింత్రం వచ్చేప్పుడు మావగారికి పుస్తకాలు అత్తయ్యకు మందులతోపాటు పాలిథిన్ ప్యాకెట్ తెచ్చింది. అందులో ఆకుకూరలు రెండు మూడు రకాలు ఉన్నాయి. ఆవిడ ఆకుకూరలు బాగా తినాలని చెప్పారు డ్యాక్టరు.

ఆ మెనూ ప్రకారమే అన్నీ వండుతుంది. వంటలు చాలా బాగా చేస్తుందామె. ఘుమఘుమలాడుతూ రుచిగా శుచిగా ఉంటాయి. పొద్దుటే అందరికీ టిఫిన్ చేసి పెడ్తుంది. అన్నం కూరలు కూడా వండి సుధాకర్‌కి తనకూ లంచ్ బాక్స్ రెడీ చేస్తుంది. అన్నీ హాట్ ప్యాక్‌ల్లో పెట్టేస్తే మధ్యాహ్నం భోజనం పెద్దవాళ్ళిద్దరూ వేడి వేడిగా తింటారు.

రాత్రికి మావయ్యకు దోరగా కాల్చిన చపాతీలు, ఏదైనా కుర్మా చేయాలి. వర్ధనమ్మకు ఇడ్లీలు చట్నీ, ఒక్కోసారి ఆయిల్ లేని పుల్కాలు, మషాలా ఉప్పూ కారం తక్కువున్న నంజుకూర చేయాలి. విసుగు అలసట అన్నది లేకుండా ఏ పనయినా మనసుపెట్టి చేస్తుంది.

రోజూ సాయంత్రం అత్తమామలిద్దరికీ పళ్ళు విధిగా తెస్తుంది. రాత్రి వర్ధనమ్మకు ఆరెంజి జ్యూసు క్రమం తప్పకుండా ఇస్తుంది. ఇద్దర్నీ జాగ్రత్తగా ఆప్యాయంగా చూసుకుంటుంది.

సుధాకర్ అన్నీ గమనిస్తూనే ఉంటాడు. శెలవులప్పుడు ఆదివారాలు ఇంట్లో మగ్గిపోకుండా ఇద్దరినీ పార్కులకనీ, ఆడి టోరియంలకని బయటికి తీసికెళ్ళాలని చూస్తుంది. అత్తగారు మూతి ముడుచుకుని రాకపోయినా ముకుందరావు ఎక్కడికయినా ఆసక్తిగా వస్తాడు.



''అన్ని సేవలూ చేయించుకుంటూనే ఇంత మంచి కోడల్ని ఎందుకే అలా ఆడిపోసుకుంటావు! నీకేది నచ్చుతుందసలు? అత్తా కోడళ్ళంటే పాలూ పంచదారలా కలిసిపోవాలి..పిల్లీ ఎలుకల్లా ఉండకూడదు. ఏదయినా ఉంటే పెద్దవాళ్ళం మనవే సర్దుకుపోవాలి'' అంటాడు ఒంటరిగా ఉన్నప్పుడు ముకుందరావు.

''ఊరుకోండి, పేద్ద చెప్పొచ్చారు. అత్తగారి మనసు ఎరిగి నడుచుకొంటుందా ఆ పిల్ల ఎప్పుడైనా? ఎవరైతే నాకేంటి లెక్క అన్న రకం..పైకి మాత్రం మీ లాంటి వాళ్ళకోసం ఆచి తూచి మాట్లాడుతుంది!'' రుసరుసలాడిపోయింది వర్ధనమ్మ.

వియ్యంకుడి నుండి కట్నం ఆపినప్పుడే హారిక అత్తగారి దృష్టిలో చెడ్డదయ్యింది. పిల్లల్ని వాయిదా వేసి ఉద్యోగ ప్రయత్నాల్లో మునగటం, చదూకోడం అస్సలు నచ్చలేదామెకు.

ఆడది ఉద్యోగం చేయడమంటే నలుగురు మగాళ్ళమధ్య సిగ్గూ ఎగ్గూ లేకుండా తిరగడమనే వర్ధనమ్మ నిశ్చితాభిప్రాయం! ముఖాముఖి కోడల్ని ఏమీ అనలేక వెనక సణుగుళ్ళు సణుగుతుంది.

క్రితం ఊర్లో అమ్మలక్కలు మా కోడలు అంత కట్నం తెచ్చింది ఇంత కట్నం తెచ్చిందని గొప్పలు చెప్పే డాలు..వ మా కోడలు వంట గది దాటి ఎరగదని, పరపురుషుడెలా ఉంటాడో తెలీని పాతివ్రత్యం కలిగినదని - అత్తగారంటే హడలి చచ్చిపోతుందని..

ఉబుసుపోని కబుర్లూ కాకరకాయ కబుర్లూ అల్లుకుంటూ పోతుంటే, వర్ధనమ్మ తన కోడల్ని వాళ్ళతో పోల్చుకుని సర్వస్వం కోల్పోయినట్టు బాధపడిపోయేది.

★ ★ ★

ఆదివారం ఆడపడుచు రాగిణి తల్లిని చూడ్డానికి ఊరి నుంచి వచ్చింది. సామాన్లు, ఇద్దరు పిల్ల

లతో దిగింది. హారిక కుశలప్రశ్నలు వేసింది. ఆమె మనస్ఫూర్తిగా ఎప్పుడూ హారికతో మాట్లాడదు. హారికకి వెలితిగా ఉంటుంది ఆమె ప్రవర్తన!

''అబ్బో! అబ్బో ఇన్ని నగలే! ఎంతెలా మెరిసిపోతున్నాయో'' అంది వర్ధనమ్మ టిఫిన్లయ్యేక కూతురి నగలు చీరలు ఆసక్తిగా పరిశీలిస్తూ. కూతుర్ని డబ్బున్న వాళ్ళింట్లో ఇచ్చినందుకు గర్వంగా ఉంటుందామెకు.

''ఏమ్మా! మందులవీ బాగా వేసుకుంటున్నావా? ఎలా ఉంటుంది నీ ఆరోగ్యం. ఏ టెన్షన్లూ పెట్టుకోకుండా తేలిగ్గా ఉండాలమ్మా ఈ జబ్బుకి'' అంది రాగిణి తల్లి మీద ప్రేమ కురిపిస్తూ.

''ఆ..అన్నీ ఉప్పొంగిపోయే సంగతులే నా బతుక్కి'' గురిచూసి విసిరింది..రాగిణి అదోలా నవ్వింది.

హారిక పిల్లలకి స్నానం చేయించి బట్టలు వేసి టిఫిన్ పెట్టింది. తల్లీ కూతుర్లిద్దరికీ కాఫీ కలిపి ఇచ్చింది. మావగారికి బీపీ బిళ్ళలు యిచ్చి, అత్తగారి మందులు తీసి పక్కనెపెట్టింది.

ఆమె అలా వెళ్ళగానే రాగిణి మెల్లిగా ''ఏమ్మా! ఈవిడగారేమన్నా మారిందా, అలాగే ఉందా? ఉద్యోగం చేస్తుందిగా!'' అంది వ్యవహారాన్ని కదుపుతూ.

''మొగుడు ఆవిడ మాటకల్లా తలాడిస్తాడు. మావగారి భయం లేదు. నా లెక్క అసలుకే లేదు. ఇక మారమంటే ఏం మారుతుంది? ఆ తల్లిదండ్రుల పెంపకం అలాంటిది...''

వదిన తనకంటే స్టైలిష్‌గా అందంగా ఉంటుందని రాగిణికి అసూయ. ''ఆ డ్రస్సులు చూడమ్మా! మన ఇళ్ళల్లో ఎప్పుడైనా వేసుకు ఎరుగుదుమా'' అంది ఈర్ష్య కళ్ళతో అక్కసుగా.

''ఇప్పుడేమనుకొని ఏం లాభం. అంతా నా ఖర్మ!'' తిట్టుకుంది వర్ధనమ్మ.

అంతలోనే, ''హారిక ఉందండీ..'' అంటూ ఆరడుగుల అందగాడు వచ్చాడు లోనికి ట్రిమ్‌గా డ్రస్సప్ అయి.

''హాయ్!'' అంది హారిక ''నా సెల్‌లో మెసేజ్ కొట్టానే నీకు..చూళ్ళేదా! మొన్న నెలలో మీ హాస్పిటల్‌కి పంపిన సాఫ్ట్‌వేర్‌లో లిటిల్‌బిట్ కరెక్షన్ ఉంది. అది క్లియర్ చేయాలి. ఆ మెటీరియల్ రిటర్న్ చేయమని, దాని నెంబరు కూడా ఇచ్చానే మెసేజ్‌లో..'' అంది.

''అంతా చూశాను తల్లీ, మనోహర్‌కిచ్చి నీకివ్వమని పంపించాను. రేపిస్తాడేమోలే. ఆ సంగతి వదిలెయ్..ఎలా వుంది నీ లైఫ్? మీ ఆయనేడీ? నాకు పరిచయం చెయ్యి'' అన్నాడు సోఫాలో కూలబడి.

''మీట్ మై హస్బెండ్ సుధాకర్'' అంటూ భర్తను పిల్చి పరిచయం చేసింది.


''ఈన డాక్టర్ ప్రశాంత్..నా స్నేహితుడు. ఈమధ్యనే ఈ ఊరికి వచ్చారు'' అంది భర్తతో. సుధాకర్ చిరునవ్వుతో మాట్లాడసాగేడు.

ముకుందరావు తనూ ఓ నమస్కారం పెట్టి పేపరు చదవడంలో మునిగిపోయేడు. హారిక కుర్చీలో అతని ఎదురుగా కూర్చుని నవ్వుతూ మాట్లాడసాగింది.

వర్ధనమ్మ, రాగిణి తమ గదిలోకెళ్ళిపోయి తలుపులు దగ్గరగా వేసుకొని రహస్యంగా చూస్తూ చెవులు కొరుక్కోసాగారు. ''చూశావా అమ్మా! బిడియం, సంకోచం కొంచెమయినా లేవు. మగాళ్ళతో ఎలా మాట్లాడుతుందో విరగబడి!'' రాగిణి తల్లిని వీలయినంత రెచ్చగొట్టింది.

వర్ధనమ్మ ఇక ఉద్రేకం ఆపుకోలేక..వాళ్ళు హాలులో గలగలా మాట్లాడుకొంటుంటే బధాళున తలుపులు తెర్చి కొడుకుని కేకేసింది.

''అసలే గుండెజబ్బు మనిషిని, కాస్త ప్రశాంతంగా ఉంచండ్రా నన్నూ ఇంటినీ! ఆడాళ్ళకి మగ స్నేహితులేమిట్రా?... ఇవన్నీ చూసి నా గుండె ఎప్పుడో ఆగిపోయేలా వుంది!'' అంది.



## హన్సిక నిర్ణయం

**హన్సిక తాజాగా ఓ నిర్ణయం తీసుకుందిట. అదేంటంటే- ఒక సినిమా పూర్తయ్యే వరకూ మరో సినిమాలో నటించకూడదనిట. ఎందుకంటే- తను నటించే సినిమాలో పాత్ర స్వభావానికి తగ్గట్టు కరెక్టుగా నటించాలంటే మరో పాత్ర ప్రభావం వుండకూడదనిట. అలాగైతేనే తను చేసే పాత్రకి న్యాయం జరుగుతుందని భావిస్తోంది హన్సిక. అందుకనే ఒక సినిమా ఫినిష్ అయ్యాక మరో సినిమాలో నటిస్తానంటోంది. ఆలోచన మంచిదే! కానీ ఎన్నాళ్ళు ఆచరణలో వుంటుందో?**

అంతా బిత్తరపోయారు. ముకుందరావు భార్యని చురుచురా చూశాడు. ప్రశాంత్ అదిరిపడి లేచి ''ఐయామ్ సారీ..మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్టున్నాను. బై వస్తాను'' అంటూ నిష్క్రమించాడు.

హారిక చిత్తరువులా చూస్తూ, అత్తగారిని ఏమీ అనలేక అసహాయంగా ఉండిపోయింది. సుధాకర్ కోపంగా ''ఏంటమ్మా! రోజు రోజుకీ నీ రాద్ధాంతం ఎక్కువౌతుంది...హారికని నిరంతరం మానసిక క్షోభకు గురి చేస్తున్నావు. నాకూ మనశ్శాంతి లేకుండా పోతోంది ఇంట్లో..'' అన్నాడు.

వర్ధనమ్మ తేరుకుని తన గదిలోకి వెళ్ళి తలుపేసుకొంది. ఇల్లంతా నిశ్శబ్దంగా తుపాను ముందు సముద్రంలా మారింది. బయటి నుండి ఈదురుగాలి కిటికీ రెక్కల్ని విసిరి కొట్టింది.

★ ★ ★

రాత్రి వర్ధనమ్మకు గుండెనొప్పి తీవ్రంగా వచ్చింది. అంతా కంగారు పడిపోయారు.

హాస్పిటల్‌కి తీసికెళ్ళారు. రెండు రోజులు కోమాలో ఉండిపో

యింది. ఆపరేషను పూర్తయింది. మగతగా కళ్ళు విప్పింది.

ముకుందరావు పక్కనే ఉన్నాడు. ఆమె కళ్ళు తెరవటంతో ఆయన కళ్ళు మెరిశాయి. ''ఎలా వుంది వర్ధనం! ఇప్పుడు నిమ్మళంగా ఉందా, నొప్పి లేదు కదా?'' అన్నాడు.

ఆమె మొహం తేటబడ్డం అతడి మనసుని కుదుట పర్చింది. ''అంతా కొత్తగా ఉందండీ. తేలిగ్గా కూడా ఉంది. మిమ్మల్ని అందర్నీ బాగా కంగారుపెట్టినట్టున్నాను. సుధాకర్ రాగిణీ ఏరీ?'' ఆమె స్వరం నూతిలో నుండి వస్తున్నట్లు ఉంది.

''సుధాకర్ మందులు తేవడానికి వెళ్ళేడు. కోడలు ఆఫీసులో ఏదో అర్జెంటు పనుందని వెళ్ళి పోయింది. నిన్ను జాగ్రత్తగా చూసుకోమని నన్ను పురమాయించి మరీ వెళ్ళింది.''

''ఆ నంగనాచి గురించి నాకు చెప్ప కండి..అసలా మనిషి వల్లే...''

''ఆపు'' కళ్ళెర్రజేశాడు ముకుందరావు. ఆమె వ్యాఖ్యల్ని ఖండిస్తూ..'' ఈ వారం రోజులూ మమ్మల్నందరినీ ఎంత కంగారుపెట్టేవో, ఎంతెలా పరుగులు తీయించావో తెల్సా నీకసలు...అసలు నీ ఆపరేషన్‌కి, వైద్యానికి ఎంత ఖర్చయిందోనన్నా తెలుసా?'' అన్నాడు కఠినంగా.

''ఎంతండీ? పదో పదిహేను వేలో అయుంటుంది! అయినా నా కొడుకూ కూతురు ఉన్నారుగా..'' అంది తేలిగ్గా.

''నోర్ముయ్! రెండున్నర లక్షలయింది. అసలెలా వచ్చిందో తెల్సా నీకు అంత డబ్బు?'' తీవ్రంగా మారింది ఆయన మొహం.

''వామ్మో! రెండున్నర లక్షలే..అంత డబ్బే!''

''నీ కొడుకు వాళ్ళ ఆఫీసర్ని దేవురించి బుడి బుడివంటూ యాభై వేలు లోను తెచ్చి 'ఇహ నావల్ల కాదంటూ' కళ్ళు తేలేసేడు. కూతురు ఎక్కడ డబ్బులడుగుతామోనని రెండ్రోజుల నుండి వాళ్ళాయనకు వొంట్లో బాగా లేదని పత్తా లేకుండా పోయింది... నీ కోడలే నడుంకట్టి, ఈ హాస్పిటల్‌లోనే తన స్నేహితుడు హార్ట్ స్పెషలిస్ట్ వుంటే, లక్షన్నరకి చేసే ఆపరేషను రికమండేషను మీద లక్ష రూపాయలకే సెటిల్ చేయించింది. మందులకీ టెస్టులకి ఇతరత్రా మరో లక్షన్నర అయింది. తన నగలమ్మి ఓ యాభై, షేర్లు అమ్మేసి మరో యాభయి సర్దింది. జాయినయి సంవత్సరమే అయినా ఆమె ప్రతిభా సామర్ధ్యాలకు మెచ్చి ఆఫీసువాళ్ళు లక్ష రూపాయలు మెడికల్ లోను సాంక్షను చేశారు. అలా మొత్తం డబ్బు సమకూర్చ కలిగింది. ఆమె స్నేహితుడే నీకు ఆపరేషను చేసిన డాక్టరు. కాబట్టే మనకన్నీ అంతా నిశ్చింతగా సక్రమంగా జరిగాయిక్కడ. ఆమె పుణ్యమే నిన్నిలా బతికి బట్టకట్ట గలిగేలా చేసింది..''

వర్ధనమ్మ శిలాప్రతిమ అయ్యింది. కంటనీరు ధారాపాతంగా కారింది. ''అవునమ్మా నాన్న చెప్పింది నిజం. నువ్వు హారికని సరిగా అర్ధం చేసుకోలేదు. నీకోసం ఆమె పడ్డ తపన ఇప్పుడు నీకు చెప్పినా అర్ధం కాదు. ఆమె వట్టి మనిషి కూడా కాదిప్పుడు!'' అన్నాడు సుధాకర్ మందులతో గదిలో కొస్తూ.

''ఏం వర్ధనమ్మగారూ! ఇప్పుడెలా వుంది గుండె...'' ఆపరేషను చేసిన డాక్టరు విజిట్స్‌కి వచ్చాడు.

తెల్లబోయి చూస్తూ ''మీరా?'' అంది.

అతడు ఆ ఆదివారం హారిక కోసం ఇంటికొచ్చిన స్నేహితుడు.

నవ్వుతూ ''నేనేనండీ..ఆ రోజు చాలా కోపంగా ఉన్నారు. గుండె జబ్బు వున్నవాళ్ళు అలా ఉద్రేకపడకూడదు. హారిక నాకో మంచి స్నేహితురాలు.. కోడల్ని, గుండెని జాగ్రత్తగా చూసుకోండి మరి'' అని, ట్రీట్‌మెంట్ చార్టు పరిశీలించి నర్సుకి ఏమేం చెయ్యాలో చెప్పి వెళ్ళిపోయాడు.

''కోడలు అలా ఉండాలి ఇలా ఉండాలి అని నీ ఛాదస్తం ఏమిటే? సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే..' అని స్త్రీ పాత్ర తీరుతెన్నులు కాలంతో పాటు మారి ఎంత ప్రాధాన్యతను సంతరించుకుందో నువ్వు గమనించడం లేదు. ఆప్యాయతకు గృహిణిగా, ఆర్థిక స్వావలంబనకు ఉద్యోగినిగా ద్విపాత్రాభినయం చేస్తున్న హారికలాంటి వాళ్ళను ప్రశంసించడం నేర్చుకో'' అన్నాడు ముకుందరావు.

వర్ధనమ్మ గాద్గదికంగా ''అవునండీ మీరు చెప్పింది అక్షరాలా నిజం. కోడల్ని అర్ధం చేసుకోలేక చాలా బాధపెట్టేను. నా మూర్ఖత్వానికి మన్నించమని అడగాలి. పిచ్చితల్లి కడుపుతో పనీపాటలు ఎలా చేసుకుంటుంది. నాకు బాగయిపోయింది కాబట్టి ఇక నుండి వంటపనీ అదీ నేనే చూసుకుంటాను. నాకు తోడుగా ఓ పని పిల్ల ఉంటే సరిపోతుందండీ!'' అంది.

ముకుందరావు సంతోషంగా కొడుకు కళ్ళల్లోకి చూసి ఆప్యాయంగా భార్య తల నిమిరాడు.

☆



## దటీజ్ కరీనా

**రాజ్‌కపూర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన కరిష్మాకపూర్ కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విజయాన్ని సాధించింది కరీనా. ప్రస్తుతం ఆమె నటిస్తున్న సినిమాలు, యాడ్స్‌ల విలువ దాదాపు *200* కోట్లకి పైగానే వుంటుందని ఓ అంచనా. అలాంటి స్టార్ స్టేటస్‌ని సంపాదించుకున్న కరీనా 'ఈ నంబర్ వన్ పొజిషన్లు గట్రా ఒకసారి వుంటాయి, మరోసారి పోతాయి. దాని గురించి నేను ఆలోచించను. నేను స్టార్‌ను కావాలనుకున్నాను. అది సాధించాను. అంతే' అంటోంది.**